క్లుప్తంగా

నగదు అందజేత



బీమా డబ్బులు అందజేస్తున్న సభ్యులు

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి ప్రసన్నాంజనేయ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు బొబ్బిలి పర్శరాములు ఇటీవల మృతిచెందాడు. నామిని బొబ్బిలి వైష్ణవికి నేషనల్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాద బీమా రూ. 2 లక్షలు పొరండ్ల సమితి అధ్యక్షుడు వావిలాల అంజిరెడ్డి, సంఘం అధ్యక్షుడు పెంచాల రంగయ్య శుక్రవారం అందజేశారు. ఉపాధ్యక్షుడు ఆకుల తిరుమల్‌రావు, పాలకవర్గ సభ్యులు పాండ్రాల కనక రాజేశం, శీలం రామయ్య, పెంచాల జలపతి, రాదారపు కుమార్, మ్యాదరి తిరుపతి, గొల్లెన సమ్మయ్య పర్కాల ఎల్లయ్య, మడ్డి నగేష్, గణకులు బీరం లక్మణ్, పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుద్యోగ మహాధర్నా విజయవంతం చేయాలి

చొప్పదండి: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే నిరుద్యోగ మహాధర్నాకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ కోరారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో నష్టపోయిన నిరుద్యోగులకు పరిహారం ఇవ్వాలని, లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఓబీసీ మోర్చా మండలశాఖ అధ్యక్షుడు పెద్ది వీరేశం, తోట కోటేశ్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి



నిరాహార దీక్ష చేస్తున్న నాయకులు

గంగాధర: టీఎస్‌పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేసి పేపర్ లీకేజీపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని బీఎస్పీ కరీంనగర్ జోనల్ మహిళా కన్వీనర్ జన్ను స్వరూప డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని మధురానగర్ చౌరస్తాలో శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు నల్లాల రాజేందర్,మంద రవీందర్, కొంకటి శేఖర్, శామీమ్, తాళ్ల తిరుపతి, శనిగరపు నరేష్, మనోహర్, సతీష్,కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నేడు సమీక్ష

ఇల్లందకుంట: అపరభద్రాద్రిగా పేరొందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈనెల 28 నుంచి ఏప్రిల్ 9 వరకు జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్నిశాఖల అధికారులతో శనివారం రైతువేదిక భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించనున్నామని ఆలయ ఈవో కందుల సుధాకర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి హుజూరాబాద్ ఆర్డీవో హరిసింగ్ హాజరవుతారని పేర్కొన్నారు.

శ్రీచైతన్య అధ్యాపకుడికి డాక్టరేట్



సన్మానిస్తున్న రమేశ్‌రెడ్డి

తిమ్మాపూర్: మండలంలోని శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాల హెచ్‌అండ్‌ఎస్ (ఇంగ్లిష్) విభాగంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న పి. వీరేందర్‌కుమార్‌కు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసిందని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలియజేశారు. లైఫ్ టు లాంగ్వేజ్ అండ్ లాంగ్వేజ్ టు లైఫ్ రామచంద్రమౌళి వర్క్స్ ఇన్ ఇంగ్లిష్ ట్రాన్స్లేషన్ అనే అంశంపై పరిశోధనకు పట్టా పొందారని తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణలు విద్యార్థులు, ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని సరికొత్త పరిశోధనలు కూడా చేపట్టాలని సూచించారు. వీరేందర్‌కుమార్‌ని చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ప్రసాదరాజు, డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, డాక్టర్. రామ నర్సింహారెడ్డి అభినందించారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

హుజూరాబాద్‌రూరల్: జమ్మికుంట రోడ్డులోని కాకతీయ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంఈవో కేతిరి నరసింహారెడ్డి మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు ఇష్టంతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ అశోక్, టస్మా అధ్యక్షుడు కోరమ్ సంజీవరెడ్డి, డైరెక్టర్లు వెంగళరావు, గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవార్డులు, సన్మానం

చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైన గ్రామాలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులను మండల కేంద్రాల్లో సన్మానించారు. అనంతరం ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు సన్మానించడంతోపాటు అవార్డులు ప్రదానం చేశారు. దేశంలో తెలంగాణ పంచాయతీలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయన్నారు. అందుకే ఏటా ప్రకటించే పురస్కారాల్లో తెలంగాణ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు అవార్డులు వస్తున్నాయని పేర్కొన్నారు. దీని వెనుక ప్రజాప్రతినిధుల కృషి, ప్రజల సహకారం ఉందని, ఇకముందు కూడా ఉండాలని ఆకాంక్షించారు. - సాక్షి నెట్‌వర్క్



తిమ్మాపూర్: ప్రజాప్రతినిధులు, అధికారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



చిగురుమామిడి: సన్మానం పొందినవారితో ఎంపీపీ కొత్త వినీత



ఇల్లందకుంట: ప్రజాప్రతినిధులకు అవార్డులు ప్రదానం చేస్తున్న ఎంపీపీ సరిగొమ్ముల పావనివెంకటేశ్



గంగాధర: సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్



సైదాపూర్: సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీడీవో పద్మావతి



జమ్మికుంట: సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ మమతప్రసాద్, జెడ్పీటీసీ శ్రీరాంశ్యామ్



శంకరపట్నం: సర్పంచ్, ఎంపీటీసీ, కార్యదర్శులను సన్మానిస్తున్న ఎంపీపీ సరోజన



గన్నేరువరం: ప్రజాప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఎంపీపీ మల్లారెడ్డి

కిడ్స్ ఫెస్టివల్ సంబరాలు



డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీ కాకతీయ హైస్కూల్‌లో కిడ్స్ ఫెస్టివల్ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్‌రావు మాట్లాడుతూ.. పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులు ఆటపాటల్లో రాణిస్తున్నారని, క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ పావని, టీచర్లు శ్రీనివాస్, సంపత్‌రెడిడ, మూరార్జీ, సుష్మ, సునీత, హరీశ్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

నియామకం



శంకరపట్నం: ముదిరాజ్ యూత్ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన గూళ్ల రాజును నియామకం చేశామని జిల్లా అధ్యక్షుడు పండుగ బాలు తెలిపారు. కేశవపట్నంలో శుక్రవారం యూత్ కమిటీ నియామకం సమావేశంలో శంకరపట్నం మండల అధ్యక్షుడిగా భరత్‌ను నియమించామని పేర్కొన్నారు. సమావేశంలో సురేశ్, అశోక్, పాపయ్య, సంతోష్, గణేశ్, కుమార్, స్వామి పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలకిషన్

మానకొండూర్: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తిగా శిథిలావస్థలో చేరడంతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు భయాందోళనకు గురవుతున్నారని, నూతన ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణానికి రూ.1.56 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది కరోనా కాలంలో అందించిన సేవలను కొనియాడారు. నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. సీఎం కేసీఆర్ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు పదివేలు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, జిల్లా వైద్యాధికారి జువేరియా, సర్పంచ్ తుమ్మల అర్చన భగవాన్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఉప్పు పద్మ, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సన జవేరియా మాట్లాడుతూ.. దగ్గు, జ్వరం , ఛాతిలో నొప్పి, నీరసం, అలసట, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేసుకొని వైద్యుల పర్యవేక్షణలో మందు వాడాలని సూచించారు. జాతీయ క్షయ నిర్మూలన కోసం ఎన్‌టీఈపీ కార్యక్రమం ద్వారా భారతదేశంలో క్షయ(టీబీ) వ్యూహాత్మక ప్రణాళిక పని చేస్తుందన్నారు. వ్యాధి లక్షణాలు ముందుగా గుర్తిస్తే జబ్బు నయం చేసుకోవచ్చన్నారు. ప్రపంచంలో 2030 నాటికి టీబీపై విజయం సాధించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, టీబీ సూపర్‌వైజర్ దేవేందర్‌రెడ్డి, ల్యాబ్ సూపర్‌వైజర్ రాజు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

హుజూరాబాద్‌రూరల్: ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పట్టణంతోపాటు మండలంలోని చెల్పూర్ గ్రామంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీలు నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు మాట్లాడుతూ... క్షయ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచి ఆహారం తీసుకోవాలని, రెండు వారాల కంటే ఎక్కువ దగ్గు, జ్వరం ఉంటే హుజూరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించి తెమడ పరీక్ష చేసుకొని టీబీ మందులు వాడాలని సూచించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఆప్తామాలిక్ ఆఫీసర్స్ రఘోత్తంరెడ్డి, జలంధర్, డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్ రవీందర్, చీకట్ల రమేష్, వెంకటేశ్వర్లు, సిబ్బంది కిరణ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి సహకార సంఘం వార్షిక మహాసభ

శంకరపట్నం: సభ్యుల సహకారంతో మెట్‌పల్లి సహకార సంఘం జిల్లాలో మూడో స్థానంలో నిలిచిందని చైర్మన్ పొద్దుటూరి సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని కన్నాపూర్‌లో శుక్రవారం సంఘం వార్షిక మహాసభ నిర్వహించారు. సంఘం అందిస్తున్న యూరియా గడ్డలు కడుతుందని, క్రిమిసంహారక మందులు తక్కువ ధరకు అందించాలని, మిల్లర్లు ధాన్యంలో కోతలు విధించకుండా చర్యలు తీసుకోవాలని రైతులు సూచించారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలన్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై రైతులు, అధికారుల సమావేశం నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. ధాన్యంలో కోత విధించకుండా, గడ్డలు కట్టని యూరియా అందిస్తామన్నారు. కొత్తగట్టులో గోదాం నిర్మాణానికి 20 గుంటల స్థలం కొనుగోలు చేశామని, నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కన్నాపూర్ పెట్రోల్‌బంక్ ఏర్పాటు చేసేందుకు స్థలం కొనుగోలు చేసేందుకు తీర్మానం చేశారు. సమావేశంలో విండో సీఈవో సదయ్య, వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు పద్మ, మహేందర్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ ఎల్లారెడ్డి, మాజీ చైర్మన్ పాపిరెడ్డి, డైరెక్టర్‌లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ



ఇంటివద్ద చెక్కు అందజేస్తున్న పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: పేదలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాచనపల్లి, మడిపల్లి, అంకుషాపూర్ గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం మడిపల్లి గ్రామంలోని కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్, మాజీ మార్కెట్ చైర్మన్ పొల్నేని సత్యనారయణరావు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పూలే దంపతుల విగ్రహావిష్కరణ



విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

చిగురుమామిడి: మండలంలోని ఉల్లంపల్లి గ్రామ సమగ్రాభివృద్ధి కట్టుబడి ఉన్నానని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ హామీ ఇచ్చారు. శుక్రవారం గ్రామంలో మహాత్మాజ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే విగ్రహాలను ఆవిష్కరించారు. మహాత్మాజ్యోతిబాపూలే ఆశయాలసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విగ్రహదాతలు సుదగోని శ్రీనివాస్-మానస దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. సుందరగిరి-ఉల్లంపల్లి రోడ్డుకు రూ.2.25 కోట్లు, బొమ్మనపల్లి-ఉల్లంపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి రూ.65 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. సర్పంచ్ మమత,ఎంపీపీ వినీత, జెడ్పీటీసీ రవీందర్, ప్యాక్స్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, వైస్‌ఎంపీపీ రాజిరెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు కొంరయ్య, మండల రైతు సమన్వయ కమిటీ కో ఆర్డినేటర్ తిరుపతి, ఉపసర్పంచ్ వెంకటేశం, ఎంపీటీసీ రమేశ్, బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు అంజయ్య, నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కైలాసం పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

సైదాపూర్: సైదాపూర్ తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బాహుసింగ్‌ను శుక్రవారం మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు శాలువాతో సన్మానించారు. వైస్ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు ప్రవీణ్‌రావు, తిరుపతిరెడ్డి, మాజీ డైరెక్టర్ బర్మావత్ శంకర్‌నాయక్, బానోత్ రమేశ్, ఇమామ్, తిరుపతి, సదయ్య ఉన్నారు.

బీఆర్‌టీయూ పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట: పట్టణంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు మారపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపెల్లి రాజేశ్వర్‌రావు కార్మికుల ఆత్మీయ సమ్మేళన సభ పోస్టర్ ఆవిష్కరించారు.కరీంనగర్‌లో 26 సభ నిర్వహించనున్నామని, కార్మికులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నాకర్, జమ్మికుంట మున్సిపల్ కార్మికుల అధ్యక్షుడు దొడ్డె రాజేందర్, నాయకులు వడ్లూరి సరోజన, గుల్లి మొగిలి పాల్గొన్నారు.

యువత దేశానికి ప్రధాన వనరు

రామడుగు: యువత దేశానికి ప్రధాన వనరు, కొందరు తప్పుడు మార్గంలో పయణిస్తున్నారని అలాకాకుండా వివేకానందుడి బోధనలు, డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారు చూపిన మార్గంలో పయనిస్తే ఉత్తమ పౌరులుగా రాణిస్తారని రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీ అన్నారు. శుక్రవారం మండలంలోని వెదిర జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-4 ప్రత్యేక శిబిరంలో పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ యూనివర్సిటీ సలహా మండలి సభ్యులు వెలుమల రాంరెడ్డి, ప్రోగ్రాం అధికారి సురేశ్‌కుమార్ పలువురు పాల్గొన్నారు. అనంతరం వలంటీర్లు పాఠశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తాచెదారం శుభ్రం చేశారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

రామడుగు: మండలంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి, ఎకరాలకు రూ. 10వేల నష్టపరిహారం అందిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో శుక్రవారం మండలంలోని గోపాల్‌రావుపేట బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, మాజీ ఎంపీపీ కిష్టారెడ్డి, బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీలో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

గంగాధర: మండల కేంద్రంలో శుక్రవారం పలువురు యువకులు వైఎస్సార్‌టీపీలో చేరారని నియోజకవర్గ స్థాయి నాయకుడు అక్కెనపల్లి కుమార్ తెలిపారు. బీఆర్‌ఎస్‌పై విశ్వాసం కోల్పోతున్న యువత వైఎస్ షర్మిలమ్మ పార్టీలో చేరుతున్నారని, బీఆర్‌ఎస్ లిక్కర్ స్కాంలు, పేపర్ లీకేజీలతో అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కార్యక్రమంలో నాయకులు అత్తపురం తిరుపతి, వెన్నం రజితరెడ్డి,పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గంగాధరలో ఏప్రిల్ 2వ తేదీన చొప్పదండి నియోజకవర్గస్థాయి వైఎస్సార్‌టీపీ సంఘర్షణ సభ నిర్వహిస్తామని పార్టీ నియోజకవర్గంస్థాయి నాయకుడు తడగొండ సత్యరాజ్ వర్మ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం మాట్లాడుతూ.. మార్చి 30న నిర్వహించాల్సిన సభ అనివార్యకారణాలతో వాయిదాపడిందని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తహసీల్దార్‌ను కలిసిన ఎంపీపీ మల్లారెడ్డి

గన్నేరువరం: గన్నేరువరం మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అనంతరెడ్డిని ఎంపీపీ లింగాల మల్లారెడ్డి శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆయనను శాలువాతో సన్మానించారు. అనంతరం వివిధ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతలపల్లి నర్సింహారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, నాయకులు దుడ్డు మల్లేశం, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి



చొప్పదండి: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు ఎంపీడీవోలకు వినతిపత్రాలు అందించారు. జీవో నంబర్ 60 ప్రకారం కార్మికులకు రూ.16,500, కారోబార్‌లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్‌లకు రూ.22,750 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. - సాక్షి నెట్‌వర్క్

మహిళలు పోషకాహారం తీసుకోవాలి

చిగురుమామిడి: మహిళలు పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఏసీడీపీవో అరవింద అన్నారు. శుక్రవారం చిగురుమామిడి ఉదయలక్ష్మి మండల సమాఖ్యలో పోషణ పక్షం, మిల్లెట్స్‌పై అవగాహన కల్పించారు. గర్భిణులు పోషకాహారం తీసుకోకుంటే పుట్టబోయే బిడ్డలకు ప్రమాదమని, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు, తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు మిల్లెట్స్ కేంద్రాల ద్వారా అందిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిర, రాజశ్రీ, ఏపీఎం మట్టెల సంపత్, సీసీలు సంపత్, సత్యం , వెంకటమల్లు, అంగన్‌వాడీ టీచర్లు, వీవో సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రతిజ్ఞ చేశారు.

చిరుధాన్యాలపై విద్యార్థులకు పోటీలు

తిమ్మాపూర్: మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు జాతీయ పోషణ పక్షోత్సవాల్లో భాగంగా చిరుధాన్యాలు, సమతుల ఆహారం, ఉపయోగాలు అంశంపై శుక్రవారం వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. రేణికుంట, మహాత్మనగర్, అల్గునూర్, నంగంపల్లి, రామకృష్ణకాలనీ, నుస్తులాపూర్ గ్రామాల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నుస్తులాపూర్ పాఠశాలలో సర్పంచ్ రావుల రమేశ్, ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, స్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్వరరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఏఎన్‌ఎంలు, అంగనవాడీటీచర్లు, రజిత, భులక్ష్మి, ఆశాలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

మోడీ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిమ్మాపూర్: కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక ఎంపీ నుంచి బర్తరఫ్ చేయడాన్ని నిరసిస్తూ కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ చౌరస్తాలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. ముమ్ముందు ఉద్యమాలు చేపడుతామన్నారు. అనంతరం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

చొప్పదండి: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై కుట్రపూరిత కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, మునిగాల సుధాకర్‌గౌడ్, మావురం రాములుపాల్గొన్నారు.

రామడుగు: రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడంపై మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మోకాళ్లపైన నిల్చొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు నాగి శేఖర్, నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్,శ్యాంసుందర్‌రెడ్డి,నీలం దేవకిషన్, సత్యం, రాజేంద్రచారి, రాజేష్, కనకయ్య, రాంరెడ్డి, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

అగ్నివీర్ వాయుసేన నియామకాలపై అవగాహన

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అగ్నివీర్ వాయుసేన నియామకాలపై కళాశాల కెరీర్ గైడెన్స్ కో ఆర్డినేటర్ ఎస్.మధు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరాదేవి మాట్లాడుతూ... అర్హత కలిగిన విద్యార్థులు అగ్నివీర్ వాయుసేన ఉద్యోగాలు సాధించి దేశసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పూర్వ ప్రధానాచార్యులు గొడిశాల పరమేశ్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహమూర్తి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.దినకర్, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.జి.శ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ పి.హరి ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.